ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.08.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఆర్థిక రంగంలో అపూర్వమైన సాధికారత సాధించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపటి నుంచి ఉజ్బెకిస్తాన్ లో పర్యటిస్తారు.

3. ఈరోజు ప్రపంచ సంస్కృత దినోత్సవం, రాఖీ పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.

4. గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ గెలిచిన తొలి భారతీయుడిగా భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించారు.

--------------------------

**PM – JANDHAN**

జన్ ధన్ యోజన అపూర్వమైన స్థాయిని అలాగే పరివర్తనాత్మక ఫలితాలను అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కింద ఇప్పటివరకు 59 కోట్లకు పైగా ఖాతాలు తెరవబడ్డాయి, మొత్తం డిపాజిట్లు మూడు లక్షల పదిహేడు వేల కోట్ల రూపాయలకు చేరాయి. ఈ పథకాన్ని ప్రధానమంత్రి మోదీ 2014లో ఇదే రోజున ప్రారంభించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత చొరవగా, ఈ పథకం భారతీయులందరికీ బ్యాంకింగ్ సేవలను పునర్నిర్వచిస్తూనే ఉంది. ఈ పథకం కింద 78 శాతం ఖాతాలు గ్రామీణ లేదా అర్ధ-పట్టణ ప్రాంతాలలో తెరవబడ్డాయి, సుమారు 56 శాతం ఖాతాలు మహిళల పేరిట ఉన్నాయి. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన దేశ ఆర్థిక సమ్మిళిత

స్వరూపాన్ని మార్చడంలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ప్రతి ఖాతాలో సగటు డిపాజిట్ ఐదు వేల మూడు వందల యాభై ఆరు రూపాయలు ఉంది. జన్ ధన్ ఖాతాదారులకు 41 కోట్లకు పైగా రూపే కార్డులు జారీ చేశారని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలియచేసింది. ఈ పథకం మిలియన్ల కొద్దీ ప్రజలను, ముఖ్యంగా అట్టడుగు వర్గాలను తమ సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి బ్యాంకింగ్  ఆర్థిక సేవలను పొందేలా శక్తివంతం చేసింది.

**NSD**

**---------------------------**

**DAY PM UZBEKISTAN**

ఉజ్బెకిస్థాన్ దేశంలో రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఆయన తాష్కెంట్ నగరంలో రెండు రోజుల పాటు పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్‌తో ప్రధానమంత్రి ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి తాష్కెంట్‌లోని శాస్త్రి స్మారక చిహ్నాన్ని సందర్శించనున్నారు. తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారక చిహ్నాం, నగరంలోని శాస్త్రి వీధిలో ఉన్న భారతదేశ మూడో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి కాంస్య విగ్రహం. 1976లో ఆవిష్కరించబడిన ఈ స్మారకాన్ని స్థానిక ఉజ్బెక్ శిల్పి యాకోవ్ షాపిరో రూపకల్పన చేశారు. నివాళులర్పించేందుకు వచ్చే భారతీయ ప్రయాణికులు, దౌత్యవేత్తలు, వ్యాపార సందర్శకులకు ఈ ప్రదేశం ప్రధాన గమ్యస్థానంగా నిలుస్తోంది. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా ప్రధానమంత్రి మోదీ సందర్శించనున్నారు. ఈ కేంద్రం భారతదేశ ప్రజల సాహిత్య చరిత్ర, అభివృద్ధి దశలపై, ముఖ్యంగా హిందీ, ఇతర భారతీయ భాషలపై అకడమిక్ పరిశోధనలు చేస్తుంది. అంతేకాకుండా ఉజ్బెకిస్థాన్, భారతదేశం మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడానికి ఈ కేంద్రం ప్రత్యేక కృషి చేస్తోంది.

**NSD**

**---------------------------**

**SITHARAMAN - US VISIT**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు నుంచి అమెరికాలో ఆరు రోజుల పర్యటనలో ఉండనున్నారు. ఆమె తన అమెరికా పర్యటనలో భాగంగా చికాగో, యాష్‌విల్లే, న్యూయార్క్ నగరాలను సందర్శించనున్నారు. చికాగోలో ప్రముఖ పెట్టుబడిదారులతో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్థిక మంత్రి పాల్గొని, ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ సీఈఓలు, అధ్యక్షులు సీనియర్ ప్రతినిధులతో చర్చిస్తారు. చికాగోలోని నిర్దిష్ట కంపెనీల సీఈఓలు సీనియర్ నాయకులతో ద్వైపాక్షిక వ్యక్తిగత సమావేశాలు కూడా జరుగుతాయి. భారతదేశ పెట్టుబడి అవకాశాలు, ఆర్థిక దృక్పథం భారత్-అమెరికా మధ్య వ్యాపార, పెట్టుబడి భాగస్వామ్యాలను బలోపేతం చేసే రంగాలపై ఈ చర్చలు కేంద్రీకృతమై ఉంటాయి. చికాగో విశ్వవిద్యాలయంలోని పోల్స్కీ సెంటర్ ఫర్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్‌ను కూడా ఆమె సందర్శించనున్నారు. చికాగోలోని భారతీయ సంతతి సభ్యులతో కూడా ఆమె సమావేశమవుతారు.

**NSD**

---------------------------

**NEPAL FLOOD**

నేపాల్-టిబెట్ ప్రాంతాలలో సంభవించిన వినాశకరమైన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య 392కి పెరిగింది, అయితే సరిహద్దులోని రెండు వైపులా 1,468 మంది గల్లైనారు. నేపాల్‌లో 910 మంది గల్లైనట్లు అధికారులు వెల్లడించగా, టిబెట్‌లో మరో 558 మంది ఆచూకీ లభించలేదని అధికారులు తెలిపారు. ప్రభావిత జిల్లాల నుండి నేపాల్ భద్రతా సిబ్బంది 800 మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఈ పెను ప్రమాదం అనంతరం భారత్ భారీ రక్షణ చర్యలు చేపట్టింది.. నేపాల్‌లో ఉన్న 290 మంది భారతీయ పౌరులతో ఇంకా కమ్యూనికేషన్ ఏర్పడలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గల్లైన భారతీయులలో జలవిద్యుత్ ప్రాజెక్టు కార్మికులు వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటక బృందాలు ఉన్నారు. వారి ఆచూకీని తెలుసుకోవడానికి, రక్షణ చర్యలను సమన్వయం చేయడానికి న్యూఢిల్లీ అత్యవసర ప్రయత్నాలు చేస్తోంది. గల్లైన వారిని గుర్తించడానికి, సహాయం చేయడానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. భారత్ ఇప్పటివరకు 84

మంది పౌరులను రక్షించింది. ఇందులో త్రిశూలి-I రన్-ఆఫ్-రివర్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 63 మంది కార్మికులు అలాగే తమిళనాడుకు చెందిన 21 మంది ఉన్నారు. నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడి, భారత్ తరఫున పూర్తి మానవతా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

**NSD**

**---------------------------**

**VP PM-SANSKRIT DAY**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్,  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ సంస్కృత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా పోస్ట్‌లో రాధాకృష్ణన్ మాట్లాడుతూ, సంస్కృతం భారతదేశ జ్ఞానం, తత్వశాస్త్రం, నాగరికతలకు చెందిన కాలాతీత భాష అని, ఇది దేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, బౌద్ధిక సంప్రదాయాలను పెంపొందించిందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను దాని శాశ్వత జ్ఞాన సంప్రదాయంతో అనుసంధానించాలని, ఆధునిక ప్రపంచంలో దాని ప్రాముఖ్యతను పెంపొందించాలని సంస్కృతంలోని అమూల్యమైన నిధిని సంరక్షించాలని, ప్రోత్సహించాలని, ప్రచారం చేయాలని ఆయన అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, సంస్కృత భాష కాలాతీత సమృద్ధిని గుర్తుచేసుకోవడానికి శ్రావణ పౌర్ణమి రోజున ప్రపంచ సంస్కృత దినోత్సవాన్ని జరుపుకుంటారు అని తెలిపారు. భారతదేశ జ్ఞానం, ఆలోచన, సృజనాత్మకతకు సంస్కృతం నిరంతర వాహకంగా ఉందని, దాని సానుకూల ప్రభావం ఇప్పటికీ అనేక రంగాలలో కనిపిస్తుందని ఆయన అన్నారు. భారతదేశంలోనూ ప్రపంచవ్యాప్తంగా సంస్కృతం నేర్చుకుంటున్న, బోధిస్తున్న వారికి, దాని కాలాతీత నిధిని భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న వారందరికీ ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు.

**NSD**

**---------------------------**

**DAY PREZ-RAKSHA BANDHAN**

దేశ విదేశాల్లో నివసిస్తున్న భారతీయులందరికీ రక్షా బంధన్ పండుగ శుభాకాంక్షలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సోషల్ మీడియా వేదికగా తన సందేశంలో, రక్షా బంధన్

పవిత్ర సంప్రదాయం ప్రాచీన కాలం నుంచీ భారతీయ సంస్కృతి ఆధ్యాత్మిక సంప్రదాయాలలో అంతర్భాగంగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. జీవితంలోని ప్రతి సంబంధానికి నమ్మకం, సున్నితత్వం పరస్పర సహకారమే పునాది అని రక్షా బంధన్ గుర్తుచేస్తుందని రాష్ట్రపతి ముర్ము తెలిపారు. రక్షా బంధన్ సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

---------------------------

**AMARNADADH YATRA**

జమ్ముకశ్మీర్‌లో వార్షిక శ్రీ అమర్‌నాథ్ యాత్ర నేటితో ముగియనుంది. ఈ ఏడాది జూలై 3న ప్రారంభమైన ఈ 57 రోజుల యాత్ర విజయవంతంగా ముగిసింది. పవిత్ర గుహాలయానికి మహంత్ దీపేంద్ర గిరి నేతృత్వంలో పవిత్ర గధ (ఛరీ ముబారక్) చేరుకోవడంతో యాత్ర ముగింపు దశకు చేరుకుంటుంది. ఈ ఏడాది పహల్గామ్, బాల్తాల్ మార్గాల ద్వారా 4.8 లక్షలకు పైగా భక్తులు ఈ యాత్రలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**NSD**

---------------------------

**INDIA - NUCLEAR POWER**

భారతదేశం ప్రస్తుతం ఏడు ప్రదేశాలలో 24 అణు విద్యుత్ రియాక్టర్లను నిర్వహిస్తోంది, వీటి మొత్తం స్థాపిత సామర్థ్యం 8.78 గిగా వాట్లు. అణు శక్తి శాఖ ప్రకారం, మరో తొమ్మిది రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి మాత్రమే కాకుండా వైద్యరంగం, వ్యవసాయం, వివిధ పారిశ్రామిక అనువర్తనాలకు తోడ్పడుతూ భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో అణు శక్తి ఒక ముఖ్యమైన అంశంగా అవతరించింది.

**NSD**

---------------------------

**DELHI POLICE - PAK ISI**

ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ (నార్తర్న్ రేంజ్) పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ (ISI) మద్దతుతో నడుస్తున్న ఒక గూఢచర్య నెట్‌వర్క్‌ను భగ్నం చేసింది. సోషల్ మీడియా వేదికగా 2024 నుంచి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్ (PIOs) కోసం పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీకి చెందిన ఒక దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దంపతులు భారతీయ సిమ్ కార్డులను సేకరించి దుబాయ్ మీదుగా పాకిస్థాన్‌కు పంపడం ద్వారా పాక్ హ్యాండ్లర్లకు లాజిస్టికల్ మద్దతు అందించారు. ఆ సిమ్ కార్డులను పాకిస్థాన్ ఆపరేటర్లు వాట్సాప్ ఖాతాలను యాక్టివేట్ చేయడానికి, భారతీయులను సంప్రదించడానికి ఉపయోగించారు.

**NSD**

**---------------------------**

**CHESS - GRAND CHESS TOUR**

అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఫాబియానో కరువానాపై అద్భుతమైన విజయం సాధించి, గ్రాండ్ చెస్ టూర్ గెలిచిన తొలి భారతీయుడిగా భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించారు.

**NSD**

**---------------------------**

**PM – JANDHAN:** Prime Minister Narendra Modi has said that the Jan Dhan Yojana has delivered unprecedented scale and transformative outcomes, with an unparalleled impact. Under the Pradhan Mantri Jan Dhan Yojana, more than 59 crore accounts have been opened so far, with total deposits amounting to three lakh 17 thousand crore rupees. The scheme was launched by Prime Minister Modi on this day in 2014. As the world's largest financial inclusion initiative, the scheme continues to redefine access to banking for all Indians. Under the scheme 78 per cent of the accounts have been opened in rural or semi-urban areas, and approximately 56 per cent of accounts are owned by women.

**DAY PM UZBEKISTAN:** Prime Minister Narendra Modi will visit the Central Asian country Uzbekistan tomorrow. He will be on two day visit to the Tashkent city. During the visit, Prime Minister will hold delegation-level talks with President of Uzbekistan, Mr. Shavkat Mirziyoyev to further strengthen the strategic partnership between the two countries. "***During this visit Prime Minister is expected to visit the Shastri Memorial in Tashkent. The Lal Bahadur Shastri Memorial in Tashkent is a bronze bust honoring Lal Bahadur Shastri, the third Prime Minister of India, located on Shastri Street in the the city. Unveiled in 1976, the memorial was designed by local Uzbek sculptor Yakov Shapiro. The site remains a frequent destination for Indian travelers, diplomats, and business visitors paying their respects. Primr Minister Modi is also expected to visit the Mahatma Gandhi Centre at the Tashkent State University of Oriental Studies. The centre works in academic research on the history and stages of development of the literatures of the peoples of India, particularly Hindi and other Indian languages, with particular attention to strengthening bilateral cooperation between Uzbekistan and India.***

**INDIA - NUCLEAR POWER:** India is currently operating 24 nuclear power reactors across seven sites with a total installed capacity of 8.78 Giga Watt. According to Department of Atomic Energy, nine additional reactors are under construction. Nuclear energy has emerged as an important component of India's development journey, contributing not only to electricity generation but also to healthcare, agriculture and various industrial applications. The Nuclear Energy Mission for Viksit Bharat aims to achieve 100 Giga Watt of nuclear power capacity by 2047. India's nuclear energy programme is built on the principle of safety first. Guided by stringent regulatory oversight, multiple layers of protection and comprehensive emergency preparedness, it safeguards people and the environment while providing reliable low-carbon electricity.

**DELHI POLICE - PAK ISI:** The Northern Range of the Delhi Police Special Cell has busted an alleged ISI-backed, Pakistan-based espionage

network and arrested a Delhi-based couple accused of working for Pakistani Intelligence Operatives (PIOs) through social media since 2024. According to Delhi police, the couple allegedly provided logistical support to Pakistan-based handlers, including procuring Indian SIM cards and sending them to Pakistan via Dubai. The SIM cards were allegedly used by Pakistani operatives to activate WhatsApp accounts and contact Indians. The network recruited local people in Delhi to help procure Indian SIM cards. The Police informed that WhatsApp accounts were then activated on these numbers in Pakistan and allegedly used by Pakistani intelligence operatives to enter Indian WhatsApp groups and gather information.

**VP PM-SANSKRIT DAY:** Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended their greetings on World Sanskrit Day. In a social media post, Mr Radhakrishnan said that Sanskrit is the timeless language of India's knowledge, philosophy, and civilization and has shaped country's rich cultural heritage and intellectual traditions. He urged everyone to preserve, promote, and propagate the invaluable treasure of Sanskrit, connecting future generations to its eternal tradition of wisdom while enhancing its significance in the modern world.
Prime Minister Narendra Modi said that World Sanskrit Day is celebrated on Shravan Purnima to mark the timeless richness of the Sanskrit language. He said Sanskrit has been a continuous carrier of India's knowledge, thought and creativity, and its positive influence can still be seen in many fields. The Prime Minister appreciated all those in India and across the world who are learning and teaching Sanskrit and working to pass on its timeless treasure to future generations.

**DAY PREZ-RAKSHA BANDHAN:** President Droupadi Murmu has conveyed her greetings to all Indians living in the country and abroad on the occasion of Raksha Bandhan today. In her message on social media, the President said that the sacred tradition of Raksha Bandhan has been an integral part of Indian culture and spiritual traditions since ancient times. The President said that over time, Raksha Bandhan has become a cherished social festival, symbolising the bond of love and protection between brothers and sisters. She said the festival strengthens feelings of affection, respect and mutual responsibility among siblings, friends,

families and different sections of society. President Murmu said Raksha Bandhan reminds that the foundation of every relationship in life rests on trust, sensitivity and mutual cooperation. The President called upon the people to resolve, on this occasion, to protect society and the nation, and to move forward with the same spirit towards building a developed India.

**VP PM-RAKSHA BANDHAN** Vice President CP Radhakrishnan and Prime Minister Narendra Modi have greeted the people on the occasion of Raksha Bandhan today. In a social media post, Mr Radhakrishnan wished that the joyous occasion strengthens the bonds of love, affection and togetherness, and inspires everyone to uphold the values of compassion, harmony and mutual respect. He also wished happiness, peace and prosperity to everyone. Prime Minister Narendra Modi expressed hope that the festival of Raksha Bandhan brings happiness, prosperity and success to everyone's lives. He also wished that the bond of love, affection and mutual trust remains strong and unbreakable forever.

**SITHARAMAN - US VISIT:** Finance Minister Nirmala Sitharaman will be on a six-day visit to the United States beginning today. During her visit to US, she will travel to Chicago, Asheville and New York. In Chicago, Finance Minister will participate in a Roundtable Conference with prominent investors and engage with leading CEOs, Presidents and senior representatives of the private sector. Bilateral one-to-one meetings with CEOs and senior leadership of select companies in Chicago will also be held. The discussions will focus on India's investment opportunities, economic outlook and areas for strengthening business and investment partnerships between India and the United States. Ms Sitharaman will also visit the Polsky Center for Entrepreneurship and Innovation at the University of Chicago, where she will exchange perspectives on entrepreneurship, innovation, technology commercialisation and strengthening linkages with India's rapidly expanding startup and innovation ecosystem. The Finance Minister will also interact with members of the Indian community in Chicago during her visit. In Asheville, Ms Sitharaman will lead the Indian delegation at the G20 Finance Ministers and Central Bank Governors Meeting under the United States Presidency of the G20. The meeting, scheduled for 31st August and 1st September, will

bring together Finance Ministers, Central Bank Governors and senior economic officials from G20 members to deliberate on key global economic and financial issues. The meeting follows the G20 Finance and Central Bank Deputies Meeting scheduled for 29th and 30th August. Finance Minister is on a 9-day visit to Canada and US which began on August 25. In the first leg of her visit, Ms Sitharaman focussed on strengthening India-Canada economic ties. In Canada, she attended the inaugural India-Canada Economic and Financial Dialogue in Toronto.

The annual Shri Amarnath Yatra will conclude today in Jammu and Kashmir, coinciding with the festival of Raksha Bandhan. The 57-day long yatra began on July 3 this year. Culmination of the yatra is marked by the arrival of the holy mace, Chhari Mubarak, led by Mahant Deependra Giri, at the sacred cave shrine. Over 4.8 lakh devotees performed the pilgrimage this year across both the Pahalgam and Baltal routes.